రోస్టర్ వివరాల్లేకుండానే డిఎస్‌సి నోటిఫికేషన్!

- జిల్లాలు, రిజర్వేషన్ కేటగిరీల వారీగా పోస్టులేవీ?
- 15 నుంచి అందుబాటులో ఉంటాయన్న విద్యాశాఖ
- నాలుగు రెట్లు పెరిగిన దరఖాస్తు ఫీజు
- రూ.200 నుంచి రూ.వెయ్యికి పెంచిన ప్రభుత్వం
- ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగులకు మినహాయింపు లేదు
- ఉపాధ్యాయ అభ్యర్థుల ఆగ్రహం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గుట్టుచప్పుడు కాకుండా జిల్లాస్థాయి నియామక కమిటీ (డిఎస్‌సి) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. నోటిఫికేషన్ అంటేనే అందులో అన్ని వివరాలు సమగ్రంగా ఉంటాయి. అభ్యర్థులకు కావాల్సిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. కానీ పాఠశాల విద్యాశాఖ అధికారులు రూపొందించిన డిఎస్‌సి నోటిఫికేషన్ అందుకు భిన్నంగా ఉంది. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ఆన్‌లైన్‌లో డిఎస్‌సి రాతపరీక్షలు, దరఖాస్తు విధానం, ఫీజు వివరాలను మాత్రమే పొందుపరిచారు. రోస్టర్ పాయింట్ల ప్రకారం సబ్జెక్టుల వారీగా, జిల్లాల వారీగా, మాధ్యమం వారీగా ఏ జిల్లాలో ఎన్ని పోస్టులున్నాయనే వివరాలను ప్రకటించలేదు. రిజర్వేషన్ కేటగిరీల వారీగా ఉపాధ్యాయ పోస్టుల సమాచారం ఇవ్వలేదు. దీంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈనెల 15 నుంచి జిల్లాల వారీగా ఖాళీలు, ఇతర వివరాలన్నీ విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని ప్రకటించింది. ఇప్పటికే అతి తక్కువ పోస్టులతో డిఎస్‌సి నోటిఫికేషన్‌ను వేశారంటూ అభ్యర్థులు, నిరుద్యోగులు మండిపడుతున్నారు. సిఎం కెసిఆర్ అసెంబ్లీలో హామీ ఇచ్చినట్టుగా 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకోసం ఆందోళనలు చేపట్టారు. అయినా విద్యాశాఖ అధికారులు 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకే నోటిఫికేషన్ జారీ చేయడం గమనార్హం.

అభ్యర్థులపై పెనుభారం

ఉపాధ్యాయ అభ్యర్థులపై పాఠశాల విద్యాశాఖ పెనుభారం మోపింది. రూ.200 ఉన్న దరఖాస్తు ఫీజును రూ.వెయ్యికి పెంచింది. అంటే దరఖాస్తు ఫీజును నాలుగు రెట్లు పెంచడం గమనార్హం. ఇంకోవైపు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగులకు గతంలో మినహాయింపు ఉండేది. ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఆ మినహాయింపును ఇవ్వలేదు. దీంతో విద్యాశాఖ తీరు పట్ల అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో 2017లో ఉపాధ్యాయ నియామక పరీక్ష (టిఆర్‌టి) నోటిఫికేషన్ ప్రకటించినప్పుడు దరఖాస్తు ఫీజు రూ.200 ఉన్నది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగులకు రూ.80 కట్టాలని నిర్ణయించింది. అయితే అప్పుడు ఆఫ్‌లైన్‌లో రాతపరీక్షలను నిర్వహించారు. ప్రస్తుత డిఎస్‌సి రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందు కోసమే దరఖాస్తు ఫీజును పెంచినట్టు అధికారులు చెప్తున్నారు.

1,523 ప్రత్యేక టీచర్ పోస్టుల భర్తీ జరిగేనా?

1,523 ప్రత్యేక టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. వాటి భర్తీకి సంబంధించి ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. అయినా 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకే డిఎస్‌సి నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. దీంతో 1,523 ప్రత్యేక టీచర్ పోస్టుల భర్తీ జరుగుతుందా? లేదా? అనే అనుమానాలు అభ్యర్థుల్లో కలుగుతున్నాయి. అయితే పాఠశాల విద్యాశాఖలో ప్రస్తుతం ప్రత్యేక టీచర్లుగా ఇంక్లూజివ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని, వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మరికొందరు ప్రత్యేక టీచర్లుగా ఎస్‌ఎస్‌ఎలో పనిచేస్తున్న వారు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆ విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. దానిపై స్పష్టత వచ్చాకే ప్రత్యేక టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ముందుకు సాగే అవకాశమున్నది.

నవంబర్ 20 నుంచి రాతపరీక్షలు

నవంబర్ 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష (సిబిఆర్‌టి) విధానంలో నిర్వహిస్తున్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 20 నుంచి వచ్చేనెల 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 1,739 స్కూల్ అసిస్టెంట్, 611 లాంగ్వేజ్ పండితులు, 164 వ్యాయామ ఉపాధ్యాయులు (పిఇటి), 2,575 సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి) కలిపి మొత్తం 5,089 పోస్టులున్నాయి. అత్యధికంగా హైదరాబాద్‌లో 358 పోస్టులు, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లాలో 43 పోస్టులు భర్తీ అవుతున్నాయి. వంద లోపు పోస్టులు తొమ్మిది జిల్లాల్లో ఉన్నాయి. 11 జిల్లా కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ, సంగారెడ్డిలో పరీక్షలను నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ గరిష్ట వయోపరిమితి 44 ఏండ్లు. ఎస్‌సి,ఎస్‌టి, బిసి, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐయిదేండ్ల సడలింపు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకూ అది వర్తిస్తుంది. వికలాంగులకు మాత్రం పదేండ్ల సడలింపు ఉంటుంది. అయితే మొదటిసారి బైలింగ్వల్ (రెండు భాషల్లో) ప్రశ్నాపత్రం అందుబాటులోకి తెస్తున్నారు. ఉదాహరణకు తెలుగు/ఇంగ్లీష్, హిందీ/ఇంగ్లీష్ ప్రశ్నాపత్రాలుంటాయి. అయితే 160 ప్రశ్నలకు 2.30 గంటలపాటు రాతపరీక్షలుంటాయి. వాటిని 80 మార్కులుగా పరిగణిస్తారు. టెట్‌లో వచ్చిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. ఆ రెండింటినీ కలిపి మెరిట్ జాబితాను రూపొందిస్తారు. ఈనెల 15 నుంచి [illegible] వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. అయితే ఏయే పోస్టులకు ఎవరు అర్హులనే విధివిధానాలను విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ విడుదల చేశారు. ఎస్‌జిటి పోస్టులకు డీఎడ్ అభ్యర్థులే అర్హులని ప్రకటించింది.

నాలుగు నెలల సమయమివ్వాలి: రామ్మోహన్‌రెడ్డి

రాతపరీక్షలకు నాలుగు నెలల సమయమివ్వాలని తెలంగాణ రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ విడుదలైన రెండు నెలల వ్యవధిలోనే పరీక్షలు నిర్వహించాలని సరైంది కాదని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల (గ్రూప్-3, నవంబర్‌లో గ్రూప్-2 రాతపరీక్షలున్నాయని వివరించారు. అందుకే డిఎస్‌సి రాతపరీక్షలను డిసెంబర్ చివరివారంలో లేదా జనవరిలో నిర్వహించాలని కోరారు. బిటెక్ ఉత్తీర్ణులైన అందరికీ డిఎస్‌సికి అవకాశమివ్వాలని సూచించారు. టెట్, డిఎస్‌సికి డిగ్రీ మార్కులు శాతాన్ని వేర్వేరుగా చూడడం సరైంది కాదని తెలిపారు.

హోంగార్డ్ రవీందర్ మృతి

- మృతదేహం ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు
- పెద్దఎత్తున తరలివచ్చిన హోంగార్డులు
- డిఆర్‌డిఒ అపోల్లో, ఉస్మానియా మార్చురీ వద్ద ఉద్రిక్తత
- సందర్శించిన రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వేతనాలు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారని ఇటీవల హైదరాబాద్ గోషామహల్‌లో కమాండెంట్ కార్యాలయం ఆవరణలో ఆత్మహత్యాయత్నం చేసిన హోంగార్డ్ రవీందర్ డిఆర్‌డిఒ అపోలో ఆస్పత్రిలో శుక్రవారం మృతిచెందారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న హోంగార్డులు పెద్దఎత్తున అపోలో ఆస్పత్రికి చేరుకుని ఆందోళన చేశారు. హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని ఆస్పత్రి ముందు బైటాయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో మంది హోంగార్డులు మృతిచెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా హోంగార్డులను పర్మినెంట్ చేస్తానన్న కెసిఆర్ మోసం చేస్తున్నారని విమర్శించారు. రెండు నెలలుగా వేతనాలు లేక ఇంటి అద్దెలు కట్టలేక, ఇతర చిన్న చిన్న సౌకర్యాలు పొందలేక మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని లేని యెడల రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే.. : రేవంత్ రెడ్డి

హోంగార్ల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఒకరి ఆత్మహత్యకు కారణమైందని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వద్ద హోంగార్డు మృతదేహాన్ని ఆయన సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 2ంగార్డుల సమస్యలను పరిష్కరిస్తుందని చెప్పారు.

ఉస్మానియా మార్చురీ వద్ద..

హోంగార్డు రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. దాంతో హోంగార్డులు పెద్దఎత్తున అక్కడకు చేరుకున్నారు. మృతుడు రవీందర్ భార్య సంధ్యతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. హోంగార్డుల మృతితో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ భార్య సంధ్య మాట్లాడుతూ.. తమ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కమాండెంట్ కార్యాలయం ఆవరణలో సిసి కెమెరా దృశ్యాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఎఎస్ఐ, కానిస్టేబుల్‌ను ఎందుకు అరెస్టు చేయలేదని, రవీందర్ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, అతన్ని హత్య చేశారని కుటుంబీకులు ఆరోపించారు. రవీందర్ ఫోన్‌ను అన్‌లాక్ చేశారని, అందులోని డేటా డిలీట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు వారితో మాట్లాడి హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. అనంతరం ఉప్పుగూడ అరుంధతినగర్‌కు మృతదేహాన్ని తరలించారు.

కెసిఆర్ దోపిడీకి బిజెపి సహకారం

- టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఎం కెసిఆర్ దోపిడీకి పాల్పడుతున్నారనీ, అందుకు బిజెపి సహకారం కూడా ఉందని టిపిసిసి అధ్యక్షులు, ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు వినయ్‌రెడ్డి శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు రేవంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఆర్మూర్‌లో బిఆర్‌ఎస్‌తో కొట్లాడే వారికి బిజెపి పదవులు ఇవ్వలేదని చెప్పారు. ఈ పరిస్థితి రాష్ట్రమంతా ఉందన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకరికొకరు సహకరించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలపై ఇడి, సిబిఐ కేసులు పెట్టిన బిజెపి... సిఎం కెసిఆర్‌పై ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. కెసిఆర్ ఏమైనా సత్యహరిశ్చంద్రుడా? మహాత్ముడా? అని నిలదీశారు. శాండ్, ల్యాండ్, మైన్ అన్ని దందాల్లో బిఆర్‌ఎస్ నేతలే ఉన్నారని ఆరోపించారు. ఒక్కో ఎమ్మెల్యే ఎన్నికల్లో రూ.50 కోట్లు ఖర్చు చేసి గెలవాలనుకుంటున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ రూ.5వేల కోట్లు ఖర్చు చేయాలని ప్లాన్ చేశారని తెలిపారు. రాష్ట్రం ఏడున్నర లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. జమిలి పేరుతో బిజెపి, బీఆర్‌ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని చూస్తున్నాయని చెప్పారు. ఇద్దరు కాదు... వంద మంది వచ్చినా కాంగ్రెస్‌ను ఏం చేయలేరని హెచ్చరించారు. ఆర్మూర్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

- సిఎస్‌కు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరింది. ఉద్యోగ భద్రత కల్పించాలని సూచించింది. రెండో పీఆర్సీని ప్రకటించాలని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారిని శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె వెంకటేశ్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు 40 శాఖల్లో సుమారు 1.40 లక్షల మంది పనిచేస్తున్నారని తెలిపారు. జులై నుంచి ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికీ కొత్త వేతనాలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోపాటు విశ్వవిద్యాలయాలు, వైద్యారోగ్య, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ, కేంద్ర, రాష్ట్ర పథకాల్లో ఉన్న సిబ్బందితో సహా వివిధ శాఖల్లో ఏజెన్సీలు నియమాకం చేసిన ఉద్యోగులతో సహా అందర్నీ పీఆర్సీ జీవో పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. సుమారు 200 మంది రెన్యువల్స్ చేయని పాలిటెక్నిక్ బోధనేతర సిబ్బంది సమస్యను పరిష్కరించాలనీ, తొలగించిన 23 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనంతోపాటు డిఎ, హెచ్‌ఆర్‌ఏ వర్తింపచేయాలని సూచించారు.

పొట్టి శ్రీరాములు జీవితమంతా పోరాటమే

- జస్టిస్ రామలింగేశ్వరరావు

ప్రజాశక్తి-కల్చరల్

పొట్టి శ్రీరాములు ఒక ధర్మబద్ధమైన ఆశయంతో పోరాటం చేశారని, కొందరు అనుకున్నట్లు ఆయన విప్లవ కారుడు కారని ఐక్య ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర రావు అన్నారు.శ్రీ రాములు జీవితమంతా పోరాటాలే నని అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభలోనికళా వేదికపై వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా నిర్వహణలో డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ రచించిన అమరజీవి పొట్టిశ్రీరాములు పోరాట జీవిత కథ సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ రామలింగేశ్వరరావు పాల్గొని సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రముఖ చరిత్ర పరిశోధకులు రామచంద్ర గుహ, నెహ్రూ దేశ రూప శిల్పి ఐతే శ్రీరాములు దేశ భౌగోళిక రూప కర్త అని కొనియాడారు. ఆయన వల్లనే భాషా రాష్ట్రాల ఆవిర్భావం జరిగింది అన్నారు. జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన శ్రీరాములు చరిత్రను నేటి తరాలకు బోధనాంశంగా చేర్చాలన్నారు. గ్రంథ సమీక్ష చేసిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కోయి కోటేశ్వరరావు మాట్లాడారు. రచయిత రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములును కేవలం తెలుగు ప్రాంత నాయకునిగా భావించరాదని ఆయన దేశంలో భాషా ప్రాధాన్యతగా రాష్ట్రాల ఏర్పాటుకు కారకులని వివరించారు. రచయిత నాగసూరి వేణుగోపాల్ అధ్యక్షత వహించి తొలి సంపుటిని పొట్టి శ్రీరాములు మనువరాలు దేవకీ అనూరాధకు అందజేశారు. వంశీ రామరాజు సభకు స్వాగతం పలికారు

కాళోజీ భాష ప్రజల భాష

- మధుసూదనాచారి

ప్రజాశక్తి - కల్చరల్

కాళోజీ భాష ప్రజల భాష అని తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో జయంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ.. ప్రజల వాడుక భాష అధికార భాష కావాలని కాళోజీ ఆశయమని తెలిపారు. కాళోజీ కవితలు తెలంగాణ మండలికాలని, కవులు ఆయన శైలిలో రాసి తెలంగాణ భాషకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, ప్రముఖ సాహితీవేత్త, శతాధిక నిర్మాత టీ రామసత్యనారాయణ, ప్రముఖ సంఘ సేవకులు పిఎస్‌ఎన్ మూర్తి, గానసభ పాలకమండలి సభ్యులు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

CONCORD DRUGS LIMITED
Survey No.249, Brahmanapally Village, Hayatnagar Mandal, R.R. DIST-501511 Telangana.
CIN: L24230TG1995PLC020093

NOTICE OF 28TH ANNUAL GENERAL MEETING, BOOK CLOSURE AND REMOTE E-VOTING INFORMATION

Notice is hereby given that the 28th Annual General Meeting (AGM) of the members of Concord Drugs Limited will be held on Saturday, the 30thday of September, 2023 at 09:30 a.m. through Video Conferencing ("VC")/Other Audio Visual Means ("OAVM") to transact the business as set out in the Notice of the AGM.
The AGM is being convened through VC/OAVM in compliance with the applicable provisions of the Companies Act, 2013 read with MCA General Circular No. 02/2021 dated January 13, 2021 read with Circular No.11/2022 dated December 28, 2022, Circular No. 20/2020 dated May 05, 2020 in conjunction with Circular No.14/2020 dated April 08, 2020 and Circular No. 17/2020 dated April 13, 2020, 22/2020 dated June 15, 2020, 33/2020 dated September 28, 2020, 39/2020 dated December 31, 2020, 10/2021 dated June 23, 2021, 20/2021 dated December 08, 2021 and Circular No. 03/2022 dated 05.05.2022 (collectively referred to as "MCA Circulars") and SEBI Circular No. SEBI/ HO/CFD/CMD1/CIR/P/2020/79 dated May 12, 2020 and SEBI/HO/CFD/CMD2/ CIR/P/2021/ 11 dated January 15, 2021, respectively. Physical attendance of the members is not required for the AGM. Members desirous of attending the AGM through VC/OAVM may attend the AGM by following the procedure prescribed in the AGM Notice.
Electronic copies of the Notice of AGM and Annual Report are sent to all the shareholders on 08.09.2023 whose email ID's are registered with Company/Depositories in accordance with the SEBI Circular dated May 12, 2020.
Pursuant to Section 91 of the Companies Act, 2013, the Register of Members & Share Transfer Books of the Company will remain closed from 24.09.2023 to 30.09.2023 (both days inclusive) for the purpose of Annual General Meeting.
Members will be provided with a facility to attend the AGM through VC/OAVM through Central Depository Services Limited (CDSL). Members may access the same at www.evotingindia.com.
In terms of Section 108 of the Companies Act, 2013 and Regulation 44 of SEBI (LODR) Regulations, 2015, the company is providing the facility to cast their vote by electronic means on all the resolutions set forth in the Notice of the AGM through electronic voting system of Central Depository Services Limited (CDSL) (remote e-voting).The facility of casting votes by a member using remote e-voting as well as thee-voting system on the date of the AGM will be provided by CDSL. All the members are informed that:
(I) The business as set forth in the Notice of the 28thAGM may be transacted through voting by electronic means.
(ii) The remote e-voting shall commence at 27.09.2023 at 9.00 a.m.
(iii) The remote e-voting shall end on 29.09.2023 at 5.00 p.m.
(iv) The cut-off date for determining the eligibility to vote by electronic means or at the AGM is 23.09.2023.
(v) Any person who acquires shares of the company and become member of the Company after dispatch of the notice of the AGM may obtain the login ID and password by sending a request at helpdesk.evoting@cdslindia.com.
(vi) Members may note that the facility for remote e-voting module will also be made available during the AGM and those members present in the AGM through VC facility, who have not cast their vote on the resolutions through remote e-voting or otherwise are eligible to vote through e-Voting system at AGM. The members who have casted their vote by remote e-Voting prior to AGM may also attend the AGM but shall not be entitled to cast the vote again.
(vii) Members who have not registered their email address are requested to register their email address with the Depositories/ Company/ Registrar and Share transfer agent i.e. Aarthi Consultants Private Limited.,to receive copies of Annual Report 2022-23 along with notice of 28thAnnual General Meeting.
(viii) The Notice of AGM is available on the Company's website www.concorddrugs.in and also on the CDSL's website https://www.evotingindia.com/.
(viii) In case of queries, members may refer to the Frequently Asked Questions (FAQs) for members and e-voting User Manual for Shareholders available at the downloads section of https://www.evotingindia.co.in or contact Mr. Manoj Kumar Reddy, Whole-time Director at Survey No.249, Brahmanapally Village, Hayatnagar Mandal, R.R.DIST-501511 Telangana, email id:concorddrugsltd@gmail.com., Ph: 9052779505.

Place: Hyderabad
Date: 08-09-2023

For and on behalf of the Board
For Concord Drugs Limited
Sd/- S. Nagi Reddy, Chairman & Managing Director (DIN: 01764665)

BARON INFOTECH LIMITED
CIN: L72200TG1996PLC025855
Registered office: Flat No 504 Survey No. 131 to 141, Kompally Secunderabad Rangareddi TG 500014 IN

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం 2013 యొక్క వర్తించు నియమాలు, సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అనుసరించి, కంపెనీ యొక్క 26వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) **శనివారం, 30 సెప్టెంబర్, 2023**న సా॥4:45గం.లకు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నం.504, సర్వే నం.131 నుండి 141, కొంపల్లి, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500014, ఇండియా వద్ద నిర్వహించబడుతుంది.
పై సదరు సర్క్యులర్స్ అనుసరించి, ఆర్థిక సం॥ 2022-23 కొరకు వార్షిక రిపోర్టుతోపాటు నోటీసు మరియు దానిపై ఎక్స్‌ప్లెనెటరీ స్టేట్‌మెంట్‌ను సభ్యులకు ఇమెయిల్ చేయబడినవి మరియు ఇవి కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై www.baroninfotech.comవద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజి (బిఎస్ఇ) www.bseindia.com.వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.
కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలననుసరించి, కంపెనీ ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయంను కల్పిస్తుంది. సభ్యులు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్)చే సమకూర్చబడిన రిమోట్ ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫారం వినియోగించి వారి ఓట్లను వేయవచ్చును.

1	పుస్తక ముగింపు తేది (రెండు రోజులతో కలిపి)	24 సెప్టెంబర్, 2023 నుండి 30 సెప్టెంబర్, 2023
2	ఇ-ఓటింగ్ సర్వీస్ ప్రొవైడర్	CDSL
3	ఇ-ఓటింగ్ కాలవ్యవధి	27 సెప్టెంబర్, 2023న ఉ॥ 09:00గం.లు నుండి 29 సెప్టెంబర్, 2023న సా॥ 05:00గం.లు.
4	ఇ-ఓటింగ్ కటాఫ్ తేది	23 సెప్టెంబర్, 2023
5	ఏజియం తేది & సమయం	30 సెప్టెంబర్, 2023న సా॥4.45గం.లు
6	ఏజియం వేదిక	కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నం.504, సర్వే నం.131 నుండి 141, కొంపల్లి, సికింద్రాబాద్, రంగారెడ్డి, టిఎస్-500014.

ఎవరైనా వ్యక్తి ఏజియం నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క వాటాదారుడైన మరియు **శనివారం, 23 సెప్టెంబర్, 2023**నాటికి వాటాలు కలిగియున్న, వారి ఫోలియో నం./ డిపి ఐడి నం. పేర్కొంటూ www.evotingindia.com నకు అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందుట ద్వారా ఏజియం కాలవ్యవధిలో రిమోట్ ఇ-ఓటింగ్ చేయవచ్చును. అయితే, అట్టి వాటాదారులు ఇప్పటికే రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు ఆర్‌టిఏ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో రిజిస్టరై ఉంటే, ప్రస్తుతమున్న యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను ఓటువేయుట కొరకు వినియోగించుకోవచ్చును.
సభ్యులు ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఇ-ఓటింగ్ కొరకు ప్రక్రియ& విధానంకు సంబంధించి, కంపెనీ యొక్క 26వ వార్షిక రిపోర్టులోని ఇ-ఓటింగ్ సూచనలను పరిశీలించవలసిందిగా కోరబడుచున్నది. ఇ-ఓటింగ్‌తో సంబంధించిన ఏవేని సందేహాలను ఎవరైనా వ్యక్తి కలిగియున్న, తరుచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్ఎక్యూలు)ను మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com, వద్ద అందుబాటులోని ఇ-ఓటింగ్ మాన్యువల్‌ను పరిశీలించవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.com కు ఇమెయిల్ వ్రాయవచ్చును లేదా వెంచర్ క్యాపిటల్ & కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, టెలి.నం.040-23818475-76, ఫ్యాక్స్ నం.040-23868024కు వ్రాయవచ్చును, ఇమెయిల్:Investor.relations@vccipl.com

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
Sd/-
Bharani Ganapavarapu
Whole-Time Director
DIN: 08631433

PLACE : Hyderabad
DATE : 07-09-2023

BHUDEVI INFRA PROJECTS LIMITED
(*Formerly Known as Aarv Infratel Limited*)
CIN: L45100TS1992PLC175723
Registered office: 1-8-303/48/13/202, 302, 3rd Floor, Arya One, Sindhi Colony, S.P. Road, Secunderabad, Hyderabad Telangana 500003 India.

31వ ఏజియం, ఇ-ఓటింగ్ & పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క సభ్యుల 31వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) శనివారం, 30 సెప్టెంబర్, 2023న ఉ॥ 9.00గం.లకు మహిళ భవన్, రోడ్ నంబరు 2, మారుతి నగర్, కొత్తపేట, హైదరాబాద్-500060, తెలంగాణ, ఇండియా వద్ద నిర్వహించబడుతుంది. సదరు ఏజియం ప్రకటన, ఇ-ఓటింగ్ సూచనలు మొ॥నవి ఆర్థిక సం॥ 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్మింగ్ పార్ట్, డిపాజిటరీస్‌తో ఎవరి ఇమెయిల్ ఐడిలైతే రిజిస్టర్‌చేయబడినవో అట్టి సభ్యులకు ఎలక్ట్రానిక్‌గా కంపెనీ యొక్క సభ్యులకు పంపబడినవి. వార్షిక రిపోర్టు యొక్క ఇ-మెయిల్ ట్రాన్స్‌మిషన్ **08 సెప్టెంబర్, 2023**న పూర్తిచేసింది. పై చెప్పిన పత్రాల కాపీలు వెబ్‌సైట్ **www.bhudeviprojects.com**.పై అందుబాటులో ఉంటాయి మరియు వాటిని కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద కార్యాలయ పనివేళల్లో పరిశీలించవచ్చును.
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, సభ్యులు రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క వాటా బదిలీ పుస్తకాలు **బుధవారం, 27 సెప్టెంబర్, 2023 నుండి శనివారం, 30 సెప్టెంబర్, 2023** (రెండు రోజులు కలిపి) ముగిసియుంటాయి.
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు సవరించినట్లుగా, కంపెనీల (మేనేజిమెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదువబడే కంపనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 యొక్క నియమాలననుసరించి, ఏజియం వద్ద వ్యాపారం యొక్క ఐటెంలన్నింటిని సమీక్షించుటకు సంబంధించి సభ్యులకు ఇ-ఓటింగ్ సదుపాయంను కంపెనీ ఆఫర్‌చేస్తుంది. సభ్యులు ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఓటింగ్ ద్వారా సదరు వ్యాపారంను సమీక్షించవచ్చును. ఇ-ఓటింగ్ సదుపాయం కల్పించుటకు అధీకృత ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్)ను కంపెనీ నియోగిస్తుంది.
రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం ప్రారంభం **బుధవారం, 27 సెప్టెంబర్, 2023న ఉ॥09:00గం.లు మరియు ముగింపు శుక్రవారం 29 సెప్టెంబర్, 2023న సా॥5:00గం.లు.** (రెండు రోజులు కలిపి) మరియు ఆ తరువాత అందుబాటులో ఉండదు. సదరు తేదీ & సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు మరియు ఆ తరువాత ఓటింగ్ కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ డిసబుల్డ్‌చేయబడుతుంది. ఈ కాలవ్యవధిలో, కటాఫ్ తేదీ నాటికి అనగా., **శనివారం, 23 సెప్టెంబర్, 2023**నాటికి సభ్యుల రిజిస్టర్ లేదా డిపాజిటరీస్‌చే నిర్వహించబడుచున్న బెనెఫిషరీ రిజిస్టర్‌లో లో ఎవరి పేరైతే రికార్డుచేయబడినదో అట్టి వ్యక్తి మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ అదే విధంగా ఏజియంలో ఓటింగ్ కొరకు అనుమతించబడుదురు. సమావేశం వద్ద భౌతిక ఓటింగ్ కొరకు మరియు ఇ-ఓటింగ్ కొరకు సభ్యుల ఓటింగ్ హక్కులు సదరు కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలో వారి వాటాల ప్రాతిపదికన ఉంటుంది.
కంపెనీ వాటాలు కలిగియున్న మరియు నోటీసు పంపబడిన తరువాత సభ్యుడైన మరియు కటాఫ్ తేదీనాటికి వాటాలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి రిమోట్ ఇ-ఓటింగ్ లేదా సమావేశం వద్ద వారి ఓటువేయవచ్చును. అయితే, రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో ఇప్పటికే మీరు రిజిస్టర్ అయి ఉంటే, ప్రస్తుతమున్న యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను మీ ఓటువేయుటలో వినియోగించుకోవచ్చును. ఓటుకు మీ హక్కును వినియోగించు నేపథ్యంలో యూజర్ ఐడి/ పాస్‌వర్డ్‌ను జెనరేషన్‌తో సంబంధించిన కాలవలసిన సహాయం కొరకు మీరు కంపెనీని కూడా సంప్రదించవచ్చును.
భౌతిక బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సదుపాయం ఏజియం వద్ద అందుబాటులో ఉంటుంది. సమావేశానికి హాజరవుతున్న సభ్యులు, ఎవరైతే అప్పటికే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటువేసిన ఎవరైనా, సమావేశం వద్ద వారి హక్కులను వినియోగించుకునే ఆస్కారం ఉంటుంది. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేసిన సభ్యులు ఏజియంలో హాజరవవచ్చును, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించిన తరువాత కాని సమావేశంలో తిరిగి ఓటువేయుటకు అనుమతించబడరు.
వార్షిక సర్వసభ్య సమావేశం ప్రకటన, ఇ-ఓటింగ్ సూచనలు, ఆర్థిక సం॥ 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్మింగ్‌పార్ట్, కంపెనీ వెబ్‌సైట్. **http://www.bhudeviprojects.com/investor-comer.html.**. పై అందుబాటులో ఉంటాయి.
ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ఇ-ఓటింగ్ కొరకు ప్రక్రియ మరియు విధానంకు సంబంధించి, కంపెనీ యొక్క 31వ వార్షిక రిపోర్టులో ఇ-ఓటింగ్ సూచనలును సభ్యులు పరిశీలించవలసిందిగా కోరబడుచున్నది. ఇ-ఓటింగ్‌తో సంబంధించిన ఏవేని సందేహాలను ఏదేని సభ్యుడు కలిగియున్న సంప్రదించండి: శ్రీ ఇ.ఎస్.కె.ప్రసాద్, వెంచర్ క్యాపిటల్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫోన్ నం.: 040-23818475, యూనిట్: భూదేవి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (గతంలో ఆఆర్వి ఇన్‌ఫ్రాటెల్ లిమిటెడ్), ఇమెయిల్ ఐడి: **cs@bhudeviprojects.com.**

By the Order of the Board of Directors
For BHUDEVI INFRA PROJECTS LIMITED
(Formerly Known as Aarv Infratel Limited)
Sd/-
Bhasker K Bhatt
Managing Director
DIN: 09463033

Place : Hyderabad
Date : 08-09-2023

RICH 'N' RICH FINANCE AND HOLDINGS LIMITED
CIN: L65910TG1992PLC014708. Registered office: Flat No.403, Nirmal towers, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, TG - 500082

31వ ఏజిఎం, ఇ-ఓటింగ్ మరియు పుస్త ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క 31వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: మహిళ భవన్, రోడ్ నెంబరు 2, మారుతినగర్, కొత్తపేట్, హైదరాబాద్-500060, తెలంగాణ, ఇండియా వద్ద **శనివారం, 30 సెప్టెంబర్, 2023న మ.12.00గం.లకు** నిర్వహించబడును. సదరు ఏజిఎం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్మింగ్ పార్ట్‌ను కంపెనీ యొక్క సభ్యులకు **08 సెప్టెంబర్, 2023న** పంపబడినవి. సదరు పత్రాల యొక్క కాపీలు వెబ్‌సైట్: www.rnrlimited.com పై మరియు కార్యాలయపు పనివేళల్లో కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద తనిఖీ కొరకు అందుబాటులో ఉంటాయి.
ఇందుమూలంగా కూడా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు **బుధవారం, 27 సెప్టెంబర్, 2023 నుండి శనివారం, 30 సెప్టెంబర్, 2023 వరకు** (రెండు రోజులతోసహా) మూసియుండును.
సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్స్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42ను అనుసరించి, ఏజిఎం వద్ద నిర్వహించబడు వ్యాపారం యొక్క అన్ని అంశాలకు సంబంధించి ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. సభ్యులు ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్ ద్వారా సదరు వ్యాపారం లావాదేవీలు జరుపవచ్చును. ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కల్పించుటకు అథారైజ్డ్ ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్)ను కంపెనీ నియమించింది.
రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం **బుధవారం, 27 సెప్టెంబర్, 2023న ఉ.9.00గం.లకు ప్రారంభమగును మరియు శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023 సా.5.00గం.లకు** ముగియును (రెండు రోజులతోసహా) మరియు ఆ తరువాత అందుబాటులో ఉండదు. సదరు తేది మరియు సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు మరియు ఆరువాత ఓటింగ్ కొరకు ఇ-ఓటింగ్ మోడ్యూల్స్ డిసబుల్ చేయబడును. ఈ కాలవ్యవధిలో, కటాఫ్ తేది అనగా **శనివారం, 23 సెప్టెంబర్, 2023** నాటికి డిపాజిటరీచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వ్యక్తి మాత్రమే ఏజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ అదే విధంగా ఓటింగ్ సదుపాయం పొందుటకు అర్హులు. సమావేశంలో ఇ-ఓటింగ్ మరియు ఫిజికల్ ఓటింగ్ కొరకు సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు అనునవి కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలోని వారి షేర్‌హోల్డింగ్ నిష్పత్తిలోఉంటాయి.
కంపెనీ యొక్క వాటాలను కలిగియున్న మరియు డిస్పాచ్ నోటీసు తరువాత దీని సభ్యులుగా మారినా మరియు కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి సమావేశం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ లేదా వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. అయితే, ఒకవేళ మీరు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో ఇది వరకే నమోదుచేసుకున్నచో అపుడు మీ ఓటు హక్కును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చును. ఓటు హక్కును పొందు క్రమంలో యూజర్ ఐడి/ పాస్‌వర్డ్ జనరేషన్‌కు సంబంధించి అవసరమైన సహాయం కొరకు కంపెనీని కూడా మీరు సంప్రదించవచ్చును.
ఏజిఎం వద్ద ఫిజికల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. మీటింగ్ హాజరవుతున్న సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును ఇదివరకు వినియోగించుకోని వారు సమావేశంలో వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకున్న తరువాత కూడా సభ్యులు ఏజిఎంలో హాజరుకావచ్చును కాని సమావేశంలో మళ్లీ ఓటు హక్కును వినియోగించుటకు అనుమతిఉండదు.
వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఇ-ఓటింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫార్మింగ్ పార్ట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www.rnrlimited.com/invester.html పై అందుబాటులో ఉంటుంది.
ఎలక్ట్రానిక్ విధానంచే ఇ-ఓటింగ్ కొరకు ప్రాసెస్ మరియు విధానానికి సంబంధించి, కంపెనీ యొక్క 31వ వార్షిక రిపోర్టులోని ఇ-ఓటింగ్ సూచనలను సభ్యులు రిఫర్ చేసుకోవచ్చును. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ప్రశ్నలను కలిగియున్న ఎవరైనా సభ్యుడు శ్రీ.ఇఎస్‌కె ప్రసాద్, వెంచర్, క్యాపిటల్, కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫోన్ నెం.040-23818475, యూనిట్:రిచ్ 'ఎన్' రిచ్ ఫైనాన్స్ అండ్ హోల్డింగ్స్ లిమిటెడ్, ఇమెయిల్ ఐడి: richnrichlimited@gmail.com వారిని సంప్రదించవచ్చును.

By Order of the Board of DirectorsFor
RICH 'N' RICH FINANCE AND HOLDINGS LIMITED
Sd/-
Apparao Perumalla
Whole Time Director
DIN: 03023102

Place : Hyderabad
Date : 08-09-2023

SOPHIA TRAEXPO LIMITED
CIN: L21000TG1983PLC113227
Registered office: 6-3-1090/B/1 & 2, 4th floor, Mayank Towers, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana- 500082, India.

40వ ఏజిఎం, ఇ-ఓటింగ్ మరియు పుస్త ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క 40వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: 6-3-1090/బి/1&2, 4వ అంతస్తు, మాయంక్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082, ఇండియా వద్ద **శనివారం, 30 సెప్టెంబర్, 2023న మ.2.00గం.లకు** నిర్వహించబడును. సదరు ఏజిఎం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్మింగ్ పార్ట్‌ను కంపెనీ యొక్క సభ్యులకు **08 సెప్టెంబర్, 2023న** పంపబడినవి. సదరు పత్రాల యొక్క కాపీలు వెబ్‌సైట్: www.sophiatraexpo.com పై మరియు కార్యాలయపు పనివేళల్లో కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద తనిఖీ కొరకు అందుబాటులో ఉంటాయి.
ఇందుమూలంగా కూడా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు **ఆదివారం, 24 సెప్టెంబర్, 2023 నుండి శనివారం, 30 సెప్టెంబర్, 2023 వరకు** (రెండు రోజులతోసహా) మూసియుండును.
సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్స్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42ను అనుసరించి, ఏజిఎం వద్ద నిర్వహించబడు వ్యాపారం యొక్క అన్ని అంశాలకు సంబంధించి ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. సభ్యులు ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్ ద్వారా సదరు వ్యాపారం లావాదేవీలు జరుపవచ్చును. ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కల్పించుటకు అథారైజ్డ్ ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్)ను కంపెనీ నియమించింది.
రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం **బుధవారం, 27 సెప్టెంబర్, 2023న ఉ.9.00గం.లకు ప్రారంభమగును మరియు శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023 సా.5.00గం.లకు** ముగియును (రెండు రోజులతోసహా) మరియు ఆ తరువాత అందుబాటులో ఉండదు. సదరు తేది మరియు సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు మరియు ఆరువాత ఓటింగ్ కొరకు ఇ-ఓటింగ్ మోడ్యూల్స్ డిసబుల్ చేయబడును. ఈ కాలవ్యవధిలో, కటాఫ్ తేది అనగా **శనివారం, 23 సెప్టెంబర్, 2023** నాటికి డిపాజిటరీచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వ్యక్తి మాత్రమే ఏజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ అదే విధంగా ఓటింగ్ సదుపాయం పొందుటకు అర్హులు. సమావేశంలో ఇ-ఓటింగ్ మరియు ఫిజికల్ ఓటింగ్ కొరకు సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు అనునవి కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలోని వారి షేర్‌హోల్డింగ్ నిష్పత్తిలో ఉంటాయి.
కంపెనీ యొక్క వాటాలను కలిగియున్న మరియు డిస్పాచ్ నోటీసు తరువాత దీని సభ్యులుగా మారినా మరియు కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి సమావేశం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ లేదా వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. అయితే, ఒకవేళ మీరు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో ఇది వరకే నమోదుచేసుకున్నచో అపుడు మీ ఓటు హక్కును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చును. ఓటు హక్కును పొందు క్రమంలో యూజర్ ఐడి/ పాస్‌వర్డ్ జనరేషన్‌కు సంబంధించి అవసరమైన సహాయం కొరకు కంపెనీని కూడా మీరు సంప్రదించవచ్చును.
ఏజిఎం వద్ద ఫిజికల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. మీటింగ్ హాజరవుతున్న సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును ఇదివరకు వినియోగించుకోని వారు సమావేశంలో వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకున్న తరువాత కూడా సభ్యులు ఏజిఎంలో హాజరుకావచ్చును కాని సమావేశంలో మళ్లీ ఓటు హక్కును వినియోగించుటకు అనుమతి ఉండదు.
వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఇ-ఓటింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫార్మింగ్ పార్ట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.sophiatraexpo.com పై అందుబాటులో ఉంటుంది.
ఎలక్ట్రానిక్ విధానంచే ఇ-ఓటింగ్ కొరకు ప్రాసెస్ మరియు విధానానికి సంబంధించి, కంపెనీ యొక్క 40వ వార్షిక రిపోర్టులోని ఇ-ఓటింగ్ సూచనలను సభ్యులు రిఫర్ చేసుకోవచ్చును. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ప్రశ్నలను కలిగియున్న ఎవరైనా సభ్యుడు శ్రీ.ఇఎస్‌కె ప్రసాద్, వెంచర్, క్యాపిటల్, కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫోన్ నెం.040-23818475, యూనిట్: సోఫియా ట్రాఎక్స్‌పో లిమిటెడ్, ఇమెయిల్ ఐడి: sophiatraexpolimited@gmail.com వారిని సంప్రదించవచ్చును.

By the Order of the Board of Directors
For SOPHIA TRAEXPO LIMITED
Sd/-
Yerrapragada Mallikarjuna Rao
Whole Time Director
DIN:00905266

Place: Hyderabad
Date : 08-09-2023

SUPRA TRENDS LIMITED
CIN: L17121TG1987PLC007120
Registered office: 112, A Block, Paragon Venkatadri Apts, 3-4-812, Barkatpura, Hyderabad, Telangana 500027, India.

36వ ఏజిఎం, ఇ-ఓటింగ్ మరియు పుస్త ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క 36వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: మహిళ భవన్, రోడ్ నెంబరు 2, మారుతినగర్, కొత్తపేట్, హైదరాబాద్-500060, తెలంగాణ, ఇండియా వద్ద **శనివారం, 30 సెప్టెంబర్, 2023న ఉ.10.00గం.లకు** నిర్వహించబడును. సదరు ఏజిఎం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్మింగ్ పార్ట్‌ను కంపెనీ యొక్క సభ్యులకు **08 సెప్టెంబర్, 2023న** పంపబడినవి. సదరు పత్రాల యొక్క కాపీలు వెబ్‌సైట్: www.supratrendsltd.com పై మరియు కార్యాలయపు పనివేళల్లో కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద తనిఖీ కొరకు అందుబాటులో ఉంటాయి.
ఇందుమూలంగా కూడా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు **బుధవారం, 27 సెప్టెంబర్, 2023 నుండి శనివారం, 30 సెప్టెంబర్, 2023 వరకు** (రెండు రోజులతోసహా) మూసియుండును.
సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్స్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42ను అనుసరించి, ఏజిఎం వద్ద నిర్వహించబడు వ్యాపారం యొక్క అన్ని అంశాలకు సంబంధించి ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. సభ్యులు ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్ ద్వారా సదరు వ్యాపారం లావాదేవీలు జరుపవచ్చును. ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కల్పించుటకు అథారైజ్డ్ ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్)ను కంపెనీ నియమించింది.
రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం **బుధవారం, 27 సెప్టెంబర్, 2023న ఉ.9.00గం.లకు ప్రారంభమగును మరియు శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023 సా.5.00గం.లకు** ముగియును (రెండు రోజులతోసహా) మరియు ఆ తరువాత అందుబాటులో ఉండదు. సదరు తేది మరియు సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు మరియు ఆరువాత ఓటింగ్ కొరకు ఇ-ఓటింగ్ మోడ్యూల్స్ డిసబుల్ చేయబడును. ఈ కాలవ్యవధిలో, కటాఫ్ తేది అనగా **శనివారం, 23 సెప్టెంబర్, 2023** నాటికి డిపాజిటరీచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వ్యక్తి మాత్రమే ఏజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ అదే విధంగా ఓటింగ్ సదుపాయం పొందుటకు అర్హులు. సమావేశంలో ఇ-ఓటింగ్ మరియు ఫిజికల్ ఓటింగ్ కొరకు సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు అనునవి కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలోని వారి షేర్‌హోల్డింగ్ నిష్పత్తిలో ఉంటాయి.
కంపెనీ యొక్క వాటాలను కలిగియున్న మరియు డిస్పాచ్ నోటీసు తరువాత దీని సభ్యులుగా మారినా మరియు కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి సమావేశం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ లేదా వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. అయితే, ఒకవేళ మీరు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో ఇది వరకే నమోదుచేసుకున్నచో అపుడు మీ ఓటు హక్కును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చును. ఓటు హక్కును పొందు క్రమంలో యూజర్ ఐడి/ పాస్‌వర్డ్ జనరేషన్‌కు సంబంధించి అవసరమైన సహాయం కొరకు కంపెనీని కూడా మీరు సంప్రదించవచ్చును.
ఏజిఎం వద్ద ఫిజికల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. మీటింగ్ హాజరవుతున్న సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును ఇదివరకు వినియోగించుకోని వారు సమావేశంలో వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకున్న తరువాత కూడా సభ్యులు ఏజిఎంలో హాజరుకావచ్చును కాని సమావేశంలో మళ్లీ ఓటు హక్కును వినియోగించుటకు అనుమతి ఉండదు.
వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఇ-ఓటింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫార్మింగ్ పార్ట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.supratrendsltd.com పై అందుబాటులో ఉంటుంది.
ఎలక్ట్రానిక్ విధానంచే ఇ-ఓటింగ్ కొరకు ప్రాసెస్ మరియు విధానానికి సంబంధించి, కంపెనీ యొక్క 36వ వార్షిక రిపోర్టులోని ఇ-ఓటింగ్ సూచనలను సభ్యులు రిఫర్ చేసుకోవచ్చును. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ప్రశ్నలను కలిగియున్న ఎవరైనా సభ్యుడు శ్రీ.ఇఎస్‌కె ప్రసాద్, వెంచర్, క్యాపిటల్, కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫోన్ నెం.040-23818475, యూనిట్: సుప్ర ట్రెండ్స్ లిమిటెడ్, ఇమెయిల్ ఐడి: supratrends1987@gmail.com వారిని సంప్రదించవచ్చును.

By the Order of the Board of Directors
For SUPRA TRENDS LIMITED
Sd/-
Mathamsetty Venkata Krishna Sunil Kumar
Managing Director
DIN: 03597178

Place: Hyderabad
Date : 08-09-2023

బిజెపి ఏలుబడిలో ప్రజాస్వామ్యం ధ్వంసం

- రాజ్యాంగాన్ని రక్షించేందుకు విద్యార్థులు పోరాడాలి
- విద్యను పేదలకు దూరం చేసేందుకే ఎన్ఇపి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల బహిరంగ సభలో అఖిల భారత అధ్యక్షులు విపి సాను
- సైద్ధాంతికంగా ఎదుర్కొనే శక్తిలేకే భౌతికదాడులు
- ఎబివిపి గూండాల దాడులపై ఆగ్రహం
- సంగారెడ్డిలో కదం తొక్కిన విద్యార్థి లోకం

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్లీనంలో మాట్లాడుతున్న విపి సాను

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిజెపి తమ హిందుత్వ ఎజెండాను అమలు చేసేందుకే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అఖిల భారత అధ్యక్షులు విపి సాను అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కల్వకుంట్ల రోడ్డులో ఆర్ఎల్ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో సాను ప్రసంగించారు. లౌకిక భారత దేశంలో ఒకే దేశం, ఒకే పౌరసత్వం, ఒకే చట్టం అనే పేరుతో చట్టాలను తీసుకురావడం ప్రజల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు. ఇండియా పేరు మార్పు వెనకాల సంఘ్‌పరివార్ రాచరికపు భావజాలం దాగి ఉందని విమర్శించారు.

మేడిన్ ఇండియా అని గొప్పలు చెప్పే మోడీ దేశంలో తయారు చేసిందేమీలేదని సాను అన్నారు. పేద వర్గాలకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ఎన్ఇపిని తీసుకొస్తున్నారని తెలిపారు. వాస్తు, జ్యోతిష్య శాస్త్రం వంటి అనేక అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాలుగా చేర్చుతున్నారన్నారు. ప్రశ్నించే వ్యక్తులు, శక్తులతో సైద్ధాంతికంగా ఎదుర్కొనే శక్తి లేకనే సంఘపరివార్, ఎబివిపి శక్తులు దేశమంతటా అభ్యుదయ, సామాజికవేత్తలపై దాడులకు పాల్పడుతున్నాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వంతో జీవిస్తున్న దేశంలో హిందూత్వం పేరిట విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపిని ఓడించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్ఇపిని రద్దు చేసే వరకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం విద్యార్థి లోకం పోరాడాల్సి అవసరం ఉందన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులకు రావాల్సిన రూ.5177 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులు అర్థాకలి, అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం ఐదు వేల పోస్టులకు డిఎస్‌సి వేయడం ఏమిటని ప్రశ్నించారు. విద్యారంగ సమస్యం పరిష్కారం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి దాడులకు పాల్పడుతోందని, దాడులకు భయపడే సంఘం ఎస్ఎఫ్ఐ కాదని, ప్రతిఘటించి తీరుతామని హెచ్చరించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తానా మాట్లాడుతూ.. ప్లీనరీ సమావేశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య ప్రయివేటీకరణ, ఇతర అంశాలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. ఈ సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రజనీకాంత్, సహాయ కార్యదర్శులు దామెర కిరణ్, దాసరి ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, అరవింద్, సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్, నాయకులు రజనీకాంత్, సతీష్, సంతోష్, సాక్షి, వాణి, విష్ణువర్ధన్, రవి పాల్గొన్నారు.

కదం తొక్కిన విద్యార్థి లోకం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల ప్రారంభం సందర్భంగా వేలాది మంది విద్యార్థులు కదం తొక్కారు. ఎస్ఎఫ్ఐ జెండాలు చేతబూని ఉవ్వెత్తున కదిలారు. ఐబి నుంచి న్యూ బస్టాండ్ మీదుగా కల్వకుంట్ల రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముందు భాగాన ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సాను, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూర్తి, నాగరాజు ఇతర నాయకులు నడిచారు. వేలాది మంది విద్యార్థులు అధ్యయనం-పోరాటం వర్ధిల్లాలి, సేవ్ ఎడ్యుకేషన్-సేవ్ ఇండియా నినాదాలు చేశారు.

బిఆర్ఎస్ అసంతృప్తులకు కాంగ్రెస్ గాలం

- 17న హస్తం గూటికి తుమ్మల, మైనంపల్లి, మండవ, యెన్నం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అధికార బిఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న పలువురు కీలక నేతలకు కాంగ్రెస్ గాలం వేసింది. వారు పోటీ చేసే స్థానాలపై క్లారిటీ రావడంతో హస్తం గూటికి చేరేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడ మైదానంలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభలో సోనియాగాంధీ సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువా కప్పుకునే అవకాశం ఉంది. మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతురావుతో పాటు బిజెపి బహిష్కృత నేత యెన్నం శ్రీనివాస్ రెడ్డితో పాటు వారి అనుచరులు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈమేరకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ముఖ్య నేత కెసి వేణుగోపాల్‌తో కూడా వారు చర్చలు జరిపారు. స్థానిక కాంగ్రెస్ నేతల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం, ఆయా జిల్లాల్లో ముఖ్య నేతలు కూడా వారి చేరికలను స్వాగతిస్తుండడంతో కాంగ్రెస్ నాయకత్వానికి ఇబ్బంది లేకుండాపోయింది. అంతేకాకుండా, గతంలో కాంగ్రెస్ పార్టీకి దూరమైన నాయకులతోనూ రేవంత్ రెడ్డి బృందం మంతనాలు జరుపుతోంది. దీనికి జాతీయ స్థాయి నేతలు, ఉమ్మడి రాష్ట్రంలో పార్టీలో కీలకంగా వ్యవహరించిన నాయకులను టిపిసిసి రంగంలోకి దింపింది. 17న హైదరాబాద్‌లో జరిగే సభను దిగ్విజయం చేసి కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్ నింపడంతో పాటు అటు ఇటుగా ఉన్న నాయకులకు పార్టీ బలం చూపాలన్న ధ్యేయంతో కాంగ్రెస్ ముఖ్య నేతలు ప్లాన్ చేస్తున్నారు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

- సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో
- ఎస్‌బిఐ ఎదుట ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన చేర్యాలలో ఎస్‌బిఐ ఎదుట ధర్నా చేశారు. అనంతరం బ్యాంకు మేనేజర్ శ్రీలతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో మాట్లాడుతూ.. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో రైతులందరికీ వర్తింపజేసి కొత్త రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ అమలు చేస్తున్న క్రమంలో బ్యాంకు అధికారులు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కొంతమందికే బ్యాంకు అధికారులు అమలు చేస్తున్నారని, 2018 వరకు బ్యాంకులో రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీ కావడం లేదని అన్నారు. మాఫీ అయినవారికి అసలు, వడ్డీ కలిపి లక్ష రూపాయలలోపు ఉన్నప్పటికీ ఇందులో కొంత వరకే మాఫీ చేస్తున్నారని తెలిపారు. మిగతాది చెల్లించాలని రైతులపై బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తూ ఆంక్షలు విధిస్తున్నారని, ఇది సరైనది కాదని అన్నారు. 2018లోపు బ్యాంకుల్లో పంట రుణాలు పొంది ఇప్పటివరకు బకాయిపడిన మొత్తం రూ. లక్ష వరకు ఏకకాలంలో మాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రుణాలు పొందని రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో రైతాంగాన్ని ఏకం చేసి పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాళ్ల బండి నాగరాజు, గొర్రె శ్రీనివాస్, మేడిపల్లి చందు బోయిని మల్లేశం, పోలోజు శ్రీహరి, గుంద్ర రవీందర్, రాళ్ల బండి భాస్కర్, ఎండి ఎజాస్, ఇప్పకాయల శోభ, ఆముదాల నర్సిరెడ్డి, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బైకన శ్రీనివాస్, బైర లింగం, చిమ్మ అంజయ్య, కర్రె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

'సూర్య రోష్నీ' పండగ లైటింగ్ కలెక్షన్

హైదరాబాద్ :

ప్రముఖ విద్యుత్ ఉపకరణాల సంస్థ సూర్య రోష్నీ పండగ లైటింగ్ కలెక్షన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ప్రస్తుత పండగ సీజన్ కోసం ప్లాటినా ఎల్ఇడి బల్బ్‌ను, ఇండోర్ డెకరేషన్ కోసం ప్రొఫైల్ స్ట్రిప్ లైట్, స్లిమ్ ట్రిమ్, ఫైన్ ఎన్‌క్స్‌టి డౌన్‌లైటర్ సహా ఇతర ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ కన్స్యూమర్ డ్యూరెబుల్స్ సిఇఒ జితేంద్ర అగర్వాల్ తెలిపారు. ఆర్అండ్‌డిలో పెట్టుబడులను కొనసాగించడం ద్వారా మరిన్ని కొత్త ఆవిష్కరణలను తేనున్నామన్నారు. టెక్నలాజీ ల్యాబ్, తయారీలో రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామన్నారు.

అగ్రోలైఫ్ నుంచి 'ట్రై కలర్' విడుదల

హైదరాబాద్ :

అగ్రోకెమికల్ పరిశ్రమ రంగంలోని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ కొత్తగా శిలీంద్ర సంహారిణి "ట్రైకలర్"ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ట్రిఫ్లోక్సీస్ట్రోబిన్ 10 శాతం, డైఫెనోకోనజోల్ 12.5 శాతం, సల్ఫర్ 3 శాతం మిశ్రమంతో ఈ అత్యాధునిక శిలీంద్ర సంహారిణిని ఆవిష్కరించినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఇది వరి, టమాటా, ద్రాక్ష, మిరపకాయ, గోధుమలు, మామిడి, ఆపిల్ పంటల దిగుబడికి దోహదం చేస్తుందని బెస్ట్ ఆగ్రోలైఫ్ ఎండి విమల్ కుమార్ పేర్కొన్నారు.

టిడిపి ఇన్‌చార్జుల నియామకం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు టిడిపి ఇన్‌ఛార్జీలను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి కూరపాటి వెంకటేశ్వర్లు, పాలేరుకు కొండబాల కరుణాకర్, సత్తుపల్లికి నాయుడు రామకోటేశ్వర రావు (కోటి), వైరాకు చెరుకూరి చలపతిరావుకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు.

చేతి వృత్తిదారులకు రుణాలు

- ఎంఎస్ఎంఇ ఎడిసి చంద్ర శేఖర్

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ పథకం ద్వారా భారతీయ హస్తకళా సంప్రదాయాలను పునరుద్ధరించనున్నామని కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ (ఎడిసి) చంద్ర శేఖర్ అన్నారు. త్వరలో చేతివృత్తుల వారికి కూడా ఎంఎస్ఎంఇల కింద రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న వరంగల్‌లో దీన్ని ప్రారంభించ నున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ప్రారంభమైన మూడు రోజుల పారిశ్రామిక అండ్ ఇండెక్స్‌పో (ఇండెక్స్‌పో)ను ఆయన ప్రారంభించారు. ఆదివారం వరకు ఎక్స్‌పో జరుగనుంది. హస్తకళాకారులు, చేతివత్తుల వారికి రుణాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్‌లో దీన్ని వివిధ మంత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద చేతి వృత్తిదారులకు ఏడాదికి 5 శాతం వడ్డీ రేటుతో రూ.1 లక్ష వరకు రుణాలను అందించనున్నామన్నారు.

భవిష్యత్తు అంతా మేధో సంపత్తి హక్కులదే

- డాక్టర్ బి నీరజ ప్రభాకర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భవిష్యత్తులో ప్రతి అంశంలో మేధో సంపత్తి హక్కుల ప్రమేయం ఉంటుందని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి నీరజ ప్రభాకర్ అన్నారు. అందుకు పరిశోధకులు, ప్రొఫెసర్లు మేధో సంపత్తి హక్కుల పరిరక్షణకు సంసిద్ధం కావాలని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఉద్యాన విశ్వవిద్యాలయం - మేధో సంపత్తి హక్కుల విభాగం సంయుక్తంగా 'తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన పంటల వాణిజ్య పంథా మేధో సంపత్తి హక్కుల పాత్ర'పై నిర్వహించిన సదస్సులో నీరజ ప్రభాకర్ మాట్లాడారు. ఉద్యాన రంగంలో సైతం మేధో సంపత్తి హక్కులకు చాలా ప్రాధాన్యం ఉందని తెలిపారు. రైతులకు, పంటలకు లాభాలు తెచ్చి పెట్టేలా మేధో సంపత్తి హక్కులను మార్చుకోవాలని పేర్కొన్నారు. గణాంకాలు సేకరిస్తున్నామని త్వరలోనే వాటికి భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేస్తామన్నారు. విద్యార్థులు చేపట్టిన పరిశోధనలో మేధోసంపత్తి హక్కులు పరిరక్షించేందుకు అవకాశాలుంటే వెంటనే రిజిస్ట్రేషన్ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తుల ద్వారా 20 నుంచి 30శాతం అధిక ధరను రైతులు పొందుతున్నట్లు ప్రముఖ అడ్వకేట్, రిజల్యూట్ ఫర్ ఐపీ, లీగల్ హెడ్ సుభాజిత్ సాహా అన్నారు. కార్యక్రమంలో పిజి డీన్ డాక్టర్ ఎం రాజశేఖర్, వర్సిటి మేధాసంపత్తి హక్కుల పరిరక్షణ విభాగం నోడల్ ఆఫీసర్ డాక్టర్ పిడిగం సైదయ్య, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను మోసగించడంలో మోడీ, కెసిఆర్ పోటీ

- బీమా పేరుతో కార్పొరేట్లకు రూ.57 వేల కోట్లు
- వ్యవసాయ రంగాన్ని రక్షించేందుకు ఢిల్లీ తరహా ఉద్యమం
- ఎస్‌కెఎం సదస్సులో రైతు సంఘాల నేతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"రైతాంగాన్ని మోసం చేయడంలో ప్రధాని మోడీ, సిఎం కెసిఆర్ పోటీ పడుతున్నారు.. ఇలాంటి రైతు వ్యతిరేకులను గద్దె దించితేనే రైతాంగానికి న్యాయం జరుగుతుంది.. వ్యవసాయరంగం పరిరక్షించబడుతుంది.." అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, మరో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దేశంలో వ్యవసాయరంగం బతకాలంటే బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దెదించేందుకు కార్మికులు, కర్షకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో అదానీ, అంబానీలాంటి కుబేరులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలకు పూనుకుందన్నారు. సబ్సిడీల్లో భారీగా కోతలు విధిస్తూ.. భవిష్యత్తులో పూర్తిగా ఎత్తేసి రైతులను నట్టేట ముంచి కార్పొరేట్ శక్తులకు ఊతం ఇచ్చే చర్యలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుబంధు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మోసానికి పాల్పడుతుండగా అదేబాటలో మోడీ ఎకరాకు ఆరువేల రూపాయలంటూ రైతులను మభ్యపెట్టి మరోసారి గద్దెనెక్కే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పథకాలు కేవలం భూస్వాముల ఖజానా నింపేందుకే ఉపయోగపడుతున్నాయని, సన్న, చిన్నకారు రైతులకు, కౌలు రైతులకు మేలు చేయడం లేదని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన సఫర్ బీమా యోజన పథకం బీమా సంస్థలకు దోచిపెట్టేందుకేనని, ఆ పేరుతో రూ.57వేల కోట్లు సంస్థలకు అప్పనంగా దోచిపెట్టిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు సంబవించినప్పుడు రైతులను ఆదుకునేందుకు ఎటువంటి బీమా సౌకర్యం లేదన్నారు. రైతు రుణాల మాఫీకి సంబంధించి కూడా మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎఐపికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి, ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సాగిన రైతు ఉద్యమం చారిత్రాత్మకమని, ఈ ఉద్యమంతో నూతన సాగు చట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించిన మోడీ దొడ్డిదారిన అమలు చేసే కుట్రలకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేశారు.

సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

ఢిల్లీ ఉద్యమ తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా రైతులు, జర్నలిస్టుల హత్యకు కారకులయ్యారని, ఆయన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 3న దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. నవంబర్ 23 నుంచి మూడ్రోజులపాటు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని చెప్పారు. రైతు సంఘాల జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, చంద్ర నరేంద్రకుమార్, కల్లూరి కిషోర్, కందగట్ల సురేందర్, బానోతు ఊక్లానాయక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు అన్నవరపు కనకయ్య, ఎస్ కె.సాబీర్ పాషా, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సుంకిశాల పంపు హౌస్‌లో ప్రమాదం

- కార్మికుడు మృతి
- నలుగురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని పాల్తీ తండా సమీపంలోని సుంకిశాల పంపు హౌస్ పనుల్లో ప్రమాదం జరిగింది. పంపు హౌస్ లోపల కాంక్రీట్ చేస్తుండగా శుక్రవారం 11 గంటల సమయంలో బండరాళ్లు కూలి కింద పనిచేస్తున్న కార్మికులపై పడిపోయాయి. దాంతో ఒకరు మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించి పెద్దవూర ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్‌కు చెందిన అజయ్ ఠాగూర్, రబీముడి రాహుల్ కుమార్, కార్తీక్ మాలిక్, గత్తు మాలిక్, బికాస్ కర్మకర్ కొంత కాలంగా సుంకిశాల పంపు హౌస్‌లో పనిచేస్తున్నారు. ఉదయం కాంక్రీట్ వర్క్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు పైనుంచి బండరాళ్లు పడి కార్మికులకు తీవ్ర గాయలయ్యాయి. వెంటనే కార్మికులను నాగార్జున సాగర్ కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించారు. అందులో జార్ఖండ్‌కు రాష్ట్రం ఈస్ట్ సింగ్‌భూమ్ జిల్లా పవనపూర్ గ్రామానికి చెందిన బికాస్ కర్మకర్(20) మృతిచెందారు. నలుగురిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. వారి పరిస్థితి మెరుగ్గానే ఉన్నది. మృతుని స్నేహితుడు పవన్‌సింగ్ సర్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దసరా, సంక్రాంతి, ఉగాది పండగలకు లక్కీడ్రా

- ఆర్‌టిసి ఎమ్‌డి సజ్జనార్
- 'రాఖీ' విజేతలకు నగదు పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాఖీ పౌర్ణమి లక్కీ డ్రా స్ఫూర్తితో ఇక నుంచి ప్రతి దసరా, సంక్రాంతి, ఉగాది పండుగలకు లక్కీ డ్రాలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి వారిని సన్మానిస్తామని ఆర్‌టిసి ఎమ్‌డి సజ్జనార్ తెలిపారు. టిఎస్ఆర్‌టిసి రాఖీ పౌర్ణమి లక్కీ డ్రా విజేతలకు నగదు పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్ ఎంజిబిఎస్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. 33 మంది విజేతలకు సంస్థ ఉన్నతాధికారులతో కలిసి సజ్జనార్ నగదు పురస్కారాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాఖీ పండుగ సందర్భంగా మహిళల కోసం ఆగస్టు 30, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. ప్రతి రీజియన్‌లో ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ రూ.15 వేలు, తృతీయ రూ.పది వేలు చొప్పున మొత్తం రూ.5.50 లక్షలు అందజేసినట్టు చెప్పారు. లక్కీ డ్రాకు అనూహ్య స్పందన వచ్చిందని, దాదాపు మూడు లక్షల మంది మహిళా ప్రయాణికులు ఇందులో పాల్గొన్నారని తెలిపారు. ఒక మంచి కార్యక్రమంలో పాల్గొని విజేతలను సన్మానించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. విజేతలలో గృహిణులు, ఉపాధ్యాయినీలు ఎక్కువగా ఉన్నారని, వారంతా పదేళ్ల నుంచి 45 సంవత్సరాల వరకు ప్రయాణం చేస్తూ.. ఆర్‌టిటిసి బస్సుతో అనుబంధం కలిగి ఉండటం హర్షణీయమన్నారు.



రాఖీ పౌర్ణమి రోజు రికార్డు స్థాయిలో రూ.22.65 కోట్ల ఆదాయం సమకూరిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఒక్క రోజులో ఇంత మొత్తం ఆదాయం రాలేదన్నారు. ఈ ఏడాది రాఖీ పండుగకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నామని, రాష్ట్రవాప్తంగా మూడు వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రయాణికుల ఆదరణ, ఉద్యోగుల సమిష్టి కృషితో పాటు అధికారుల పక్కా ప్రణాళిక వల్ల సంస్థకు రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరిందన్నారు. పండుగల రోజుల్లో సిబ్బంది త్యాగం చేస్తూ సేవలు అందిస్తున్నారని, వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే ప్రయాణికులకూ ప్రతి నెలా లక్కీ డ్రా నిర్వహించాలని టిఎస్ఆర్‌టిసి యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. రెండేళ్లలో టిఎస్ఆర్‌టిసిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రయాణికులే కేంద్రంగా అనేక కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందని చెప్పారు. త్వరలోనే మరో వెయ్యి బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ వరకు కొత్త బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం ఇప్పటికే ఎనిమిది ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే, హైదరాబాద్‌లో ప్రత్యేకంగా మహిళల కోసం మరో నాలుగు రూట్లలో (113 జెడ్/ఎం, 222ఏ, 9 ఎక్స్/272, 9 వై/ఎఫ్) లేడీస్ స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించినట్టు తెలిపారు. లక్కీ డ్రాలో గెలుపొంది నగదు పురస్కారాలు అందుకున్న మహిళా ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యులు ఆర్‌టిసి బస్సుతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. టిఎస్ఆర్‌టిసి సేవల్ని ఎప్పటికీ మరచిపోలేమని కొనియాడారు. ప్రయివేటు వాహనాల్లో వెళ్లడం అంత సురక్షితం కాదంటూ ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణం తమకు ఎంతో ఆనందాన్ని కల్గిస్తుందంటూ పలువురు విజేతలు తెలిపారు.

ఈ లక్కీ డ్రాలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 7వ తరగతి విద్యార్థిని కె ప్రాంజల్ ద్వితీయ నగదు బహుమతి గెలుపొందడం విశేషం. తన తమ్ముడికి రాఖీ కట్టేందుకు గుడిహత్నూరకు బస్సులో ప్రయాణించిన ఆ బాలిక.. లక్కీ డ్రా సదుపాయాన్ని వినియోగించుకుంది. చిన్నతనంలోనే నగదు పురస్కారం అందుకోవడం పట్ల ఆ బాలికను సంస్థ ఎండి విసి సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్‌టిసి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సిఒఒ) డాక్టర్ వి రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకటేశ్వర్లు, సిటిఎం జీవన ప్రసాద్, సిఇఐటి రాజశేఖర్, సిఎఫ్ఎం విజయపుష్ప, రంగారెడ్డి, సికింద్రాబాద్, హైదరాబాద్ ఆర్ఎంలు శ్రీధర్, ఖుస్రోషా ఖాన్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ అరుదైన రికార్డు

- అత్యధిక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్
- ట్విట్టర్‌లో మంత్రి ప్రశంసలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

చరిత్రలో ఎన్నో విజయాల్ని సొంతం చేసుకున్న నిమ్స్ హాస్పిటల్ మరో మైలురాయికి చేరింది. అరుదైన రికార్డుతో వైద్య రంగంలోనే సంచలనం సృష్టించింది. ఎనిమిది నెలల వ్యవధిలోనే 100 కిడ్నీ మార్పిడీలు చేసి ఔరా అనిపించారు యూరాలజీ వైద్యులు. ఈ కిడ్నీ మార్పిడీలలో 61 లైవ్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్, 39 దాతల ద్వారా సేకరించినవి ఉన్నాయి. గ్రహీతల్లో 11, 12 ఏళ్ల వయస్సు వారూ ఉన్నారు. నెల రోజుల్లోనే రోబోటిక్స్ సాయంతో యూరాలజీ, సర్జికల్ అంకాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాల్లో అత్యంత సంకిష్టమైన 30 ఆపరేషన్లనూ పూర్తి చేశారు. యూరాలజీ విభాగాధిపతి రాహుల్ దేవరాజ్ సారథ్యంలో ఈ కిడ్నీ మార్పిడీలు చేస్తున్నారు. యూరాలజీ విభాగం వైద్యులు కిడ్నీ మార్పిడిలతోపాటు అత్యంత సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు, సాధారణ చికిత్సలూ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జీవన్‌దాన్ ద్వారా పేదలకు అతి తక్కువ సమయంలోనే అవయవాలు అందేలా వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. రోగులకు ఎలాంటి వైద్య ఖర్చుల్లేకుండా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సేవలు అందిస్తున్నారు. ఆస్పత్రి డైరెక్టర్ బీరప్ప సారథ్యంలో అవయవ మార్పిడి చికిత్సలు వేగంగా పూర్తవుతున్నాయి. అవయవ మార్పిడిలు విజయవంతంగా పూర్తి చేసి రికార్డు బ్రేక్ చేసిన యూరాలజీ వైద్య బృందంపై వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్ (ఎక్స్)లో ప్రశంసల జల్లు కురిపించారు. శుక్రవారం 100వ కిడ్నీ మార్పిడి విజయవంతం చేసిన వైద్య బృందంలో.. యూరాలజీ విభాగాధిపతి రాహుల్ దేవరాజ్, ప్రొఫెసర్ రామ్ రెడ్డి, డాక్టర్లు విద్యాసాగర్, రామచంద్రయ్య, చరణ్‌కుమార్, ధీరజ్, సునీల్, అరుణ్, విష్ణు, జానకి, హర్ష, పూవర్సన్, సూరజ్ కుమార్, షారుక్, ఆనంద్, అభిషేక్, అనుపమ, రాకేష్, మధుసూదన్ ఉన్నారు. అనస్థీషియా విభాగం నుంచి విభాగాధిపతి నిర్మల, ప్రొఫెసర్ ఇందిరా, ప్రొఫెసర్ అన్నె కిరణ్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శిబాని, నెఫ్రాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్ శ్రీ భూషణ్ రాజు, ప్రొఫెసర్ స్వర్ణలత ఉన్నారు.